నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
సోమవారం
05, ఆగస్టు, 2025

# వెటర్నరీ ఆసుపత్రిని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

**మహదేవపూర్, ఆగస్ట్ 04, నవభూమి:** మండల కేంద్రం లోని ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా, మండలంలో అమలవుతున్న బ్లూటంగ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ను సమీక్షించడమేగాక, వ్యాక్సిన్‌లు మరియు ఔషధ నిల్వలపై కోల్డ్ చైన్ నిర్వహణపై కూడా తనిఖీ చేశారు. ఈ బయోలాజికల్ ఉత్పత్తుల ప్రభావాన్ని కాపాడేందుకు కోల్డ్ చైన్ నిర్వహణ అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, మండలంలో జరుగుతున్న కృత్రిమ గర్భధారణ కార్యక్రమాల వివరాలు, రోజువారీ చికిత్స పొందే పశువుల సంఖ్య, సిబ్బంది వివరాలు, ఆసుపత్రి పనితీరు వంటి అంశాలను కూడా ఆయన సమీక్షించారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల లోపాలపై వ్రాతపూర్వక నివేదికను సమర్పించవలసిందిగా వెటర్నరీ డాక్టర్ ని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశువుల వ్యాధులపట్ల సకాలంలో స్పందించాలి, తగిన చికిత్స అందించాలి మరియు సమయపాలన పాటించాలంటూ సబ్ కలెక్టర్ సూచించారు. వెటర్నరీ సేవలను మరింత బలోపేతం చేయడం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన పశువుల ఆరోగ్య సంరక్షణపై పశుసంవర్ధక శాఖ యంత్రాంగానికి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజబాబు గౌడ్, సిబ్బంది హరి నాయక్, నాగభూషణం, లక్ష్మణ్, లావణ్య, ముదాసిర్ పాల్గొన్నారు.



## పుట్టిన బిడ్డకు ముర్రు పాలతో సంపూర్ణ ఆరోగ్యం

### ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత






**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 4:-** బిడ్డకు తల్లి పుట్టిన గంటలోనే ఇచ్చే ముర్రు పాలు సంపూర్ణ ఆరోగ్యమిస్తుందని వ్యాధినిరోధక టీకాగా పని చేస్తుందని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పిఓఆర్.మమత సోమవారం మిర్యాలగూడ మండలం చిల్లపురం సెక్టార్ శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముర్రుపాలపై సమాజంలో ఉన్న మూఢనమ్మకంపై అవగాహన కల్పిస్తూ పసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రుపాలను తప్పకుండా బిడ్డకు పట్టాలన్నారు. పాలు పట్టడంలోనే తల్లికి బిడ్డ కోసం పాల ఉత్పత్తి ఆధారపడి ఉంటుందని, తల్లి బిడ్డకు పాలు పట్టే విధానం, బిడ్డకు తల్లి పాలు పడుతూనే తల్లి తన ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం, క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్, 8నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలన్నారు. ఆరు నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి 2 సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలోఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, మాజీ సర్పంచ్ బి.వెంకటరమణ చౌదరి, సూపర్వైజర్ ఆర్.వాణి అంగన్వాడీ టీచర్లు వి.దుర్గాభవాని, శంకరమ్మ, సక్కు, అంగన్వాడి హెల్పర్ మంగ, ఆరోగ్యశాఖ రూప, జయరాణి, రెహానా, శ్రీనివాస్ ఆశాకార్యకర్త కుమారి, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హలో బిసి చలో గోవా

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం



**మెదక్ ప్రతినిధి నవభూమి:** ప్రతి సంవత్సరం నిర్వహించే ఓ బి సి మహా సభగోవాలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో శాంతా క్రూజ్ గోవా వద్ద. జాతీయ బీసీ పదవ మహాసభలు నిర్వహింస్తున్నట్లు ఈ సమావేశానికి జిల్లాలోని ముఖ్యుల అందరూ హాజరు కావాలని బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్య ఉద్యోగాలు మరియు రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా చట్టసభలోను 42 శాతం రిజర్వేషన్లు కేటాయించి బీసీలను రాజకీయంగా ముందుకునడిపించాలని దేశంలో రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు ఈ విధంగా ముందుకు రావాలన్నారు .ఈ విధంగా ముందుకు వచ్చే రాజకీయ పార్టీనే బుజాస్కందాలపై ఎత్తుకుంటామని బీసీ సంఘాన్ని గాని బీసీలకు గాని వ్యతిరేకం మాట్లాడితే పార్టీలు కావచ్చు వ్యవస్థలు కావచ్చు వ్యక్తులు కావచ్చు వారిని రాజకీయంగా బొంద పెడతామని హెచ్చరించారు.

## డాక్టరేట్ రావడం హర్షనీయం

### చౌటగడ్డతండాకు చెందిన మూడావత్ భరత్ కు డాక్టరేట్

### అభినందిస్తున్న పలువురు తాండవాసులు

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** మారుమూల తాండ నుంచి కష్టపడి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని డాక్టరేట్ సాధించిన యువకుడు మూడవత్ భరత్ చౌహాన్ ను పలువురు తాండవాసులు అభినందిస్తున్నారు.ఢిల్లీలో జరిగిన మ్యాజిక్ బుక్ %ు% ఆర్ట్స్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలం చౌటగడ్డతండా కు చెందిన మూడావత్ భరత్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చి ఎన్నో ఒడిదుడుకులు దాటుకొని దాదాపు 6 సంవత్సరాల తన కార్పొరేట్ రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని కస్టమర్ దేవుళ్లకు ఉత్తమ సేవలను అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగారు. వారి కష్టానికి గుర్తించి మ్యాజిక్ %ు% ఆర్ట్స్ (%జూఖూూ%) యూనివర్సిటీ వారు అరుదైన గౌరవ డాక్టరేట్ కి ఎంపిక చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తన కష్టానికి తగిన ప్రతిఫలం ఈ గౌరవ డాక్టరేట్ అందించిందని తన ఆశయానికి సహాయం చేసినటువంటి శ్రీ సిద్ధి వినాయక డెవలపర్స్ చైర్మన్ %+%.బాలకృష్ణ రెడ్డికి డైరెక్టర్స్ శరత్ బాబు, బలరాం రెడ్డి, మార్కెటింగ్ చీఫ్ డాక్టర్ జ్యోతి జైపాల్ కి మ్యాజిక్ బుక్ %ు% ఆర్ట్స్ యూనివర్సిటీ వారికి డాక్టర్ భరత్ చౌహాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి డిమాండ్

- మహబూబాబాద్‌లో ఆగస్టు 5న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా
- ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించాలి
- సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**మహబూబాబాద్, ఆగస్టు 4, 2025:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బలాస్టి రమేష్, పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం డీఈఓల స్థానంలో జిల్లా కలెక్టర్లకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడాన్ని ఉపసంహరించుకోవాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులు, రెవెన్యూ డివిజన్‌లకు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు. అలాగే, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెన్షన్‌లు, వివిధ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు 5,571 పీఎస్ హెచ్‌ఎం పోస్టుల మంజూరు, పండిట్, పీఈటీ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తయినందున జీవో 2, 3, 9, 10 రద్దు చేసి, జీవో 11, 12 ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పైరవీ డిప్యూటేషన్‌ల రద్దు, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని, గురుకుల టైమ్‌టేబుల్ సవరణ, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్ధతిలో వేతనాలు చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతం చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టుల అప్‌గ్రేడేషన్, విద్యారంగంలో ఎన్‌జీఓ జోక్యం నివారణ, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల వంటి డిమాండ్లను వారు ముందుకు తెచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బలాస్టి రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి కోరారు.

# గ్రీవెన్స్ వినతులను సకాలంలో పరిష్కరించాలి

**మహబూబాబాద్ టౌన్, ఆగస్ట్ 4, నవభూమి ప్రతినిధి:** గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి తగిన చర్యలు తీసుకొని సకాలంలో పరిష్కరించాలంటూ ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్‌తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన పౌరులు తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొత్తగూడెం మండలం ఓటాయి (రెన్యా తండా)కు చెందిన మాలోత్ సంగీత ఇందిరమ్మ ఇల్లు సర్వేలో తన పేరు నమోదుకాకపోవడంతో ఇల్లు మంజూరు కాలేదని, సర్వే నిర్వహించి తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరింది. నెల్లికుదురు మండలం రావిరాల గ్రామానికి చెందిన గుండె వెంకన్న వికలాంగుడైన తనకు చార్జింగ్ సైకిల్ మంజూరు చేయాలని కోరాడు. గార్ల మండలం బాలాజీ తండాకు చెందిన ధరావత్ సుశీల, తాను పసుపు కుంకుమ కింద కొనుగోలు చేసిన భూమిని సాగు చేసుకుంటున్న సమయంలో కొందరు ఆ భూమిపై ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా తీసుకున్నారని, వ్యవసాయం చేయకుండా అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అదే మండలానికి చెందిన బుద్దారం తండాకు చెందిన భూక్య రాందాస్, సీతారామ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోయినా ఇప్పటివరకు తమకు నష్టపరిహారం అందలేదని తెలిపారు. గార్ల మండలం మర్రిగూడకు చెందిన బానోత్ నవీన్ నాయక్ తన తండ్రి అనారోగ్యంగా ఉన్న సమయంలో కొంతమంది అక్రమంగా భూమి పాస్‌బుక్‌ను తీసుకున్నారని, దాన్ని రద్దు చేసి న్యాయం చేయాలని కోరాడు. ఈ సందర్భంగా జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మొత్తం 130 వినతిపత్రాలు స్వీకరించగా, వాటిని సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, డీఎచ్ఎస్ఓ మరియన్న, గ్రౌండ్ వాటర్ డీడీ సురేష్, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఇంచార్జి డబ్ల్యూజ శిరీష, బీసీ, ఎస్సీ, మైనారిటీ అభివృద్ధి అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి మన్నారాయణ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఎల్‌డీఎం రాజేశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి జిల్లా కోఆర్డినేటర్ సురేష్‌తో పాటు పలు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.





### ముదిరాజులందరూ ఏకతాటిపైకి రావాలి

# మన హక్కులను సాధించుకోవాలి

- ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దొరేపల్లి లక్ష్మీ రవీందర్




**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు శాసనసభ ఎన్నికల్లో ముదిరాజుల సత్త ఏంటో చూపించాల్సిన సమయం సమీపిస్తుందని, మహిళా మణుల శక్తి ఏమిటో చాటుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు దొరేపల్లి లక్ష్మీ రవీందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలికి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం మహబూబ్నగర్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత ముదిరాజ్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది ముదిరాజ్ మహిళలు తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దొరేపల్లి లక్ష్మీ రవీందర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగన్మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా 60 శాతం ఉన్న ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, వారిని పట్టించుకోవడమే మానేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజులను బిసి డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్ కి మారుస్తామని చెప్పిన మాట మరిచినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజులకు ఏ గ్రూపు రిజర్వేషన్ కలిపేస్తానని మోసం చేస్తున్న ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ సంఖ్యలో ముదిరాజుల నిలబెట్టి ప్రభుత్వానికి ముదిరాజుల సత్తా ఏంటో చూపించుకుంటామని అన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దొరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటాలని అధిక సంఖ్యలో ముదిరాజ్ మహిళలు ముందుకు వచ్చి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని విధాలుగా ముందుకు తీసుకు వెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రూపు వచ్చేదాకా తమ పట్టుదల వదలమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రజనీకాంత్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంజనల్ల నరసింహులు ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్, తెలంగాణ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, రిటైర్డ్ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సిరా నారాయణ ముదిరాజ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం నాయకులు తెలంగాణ ముదిరాజ్ సంఘం మహిళా నాయకులు తెలంగాణ రిటైర్డ్ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలంగాణ ముదిరాజ్ ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కాటారం, ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించడంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణ అధికారి, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్.వాసం వెంకటేశ్వర రెడ్డి సూచించారు. సోమవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బొప్పారం సబ్ సెంటర్ ను క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి, ఐపి కేసుల సంఖ్య ఎంత ఉందని, ఎలాంటి వ్యాధి గ్రస్తులు వైద్యం కోసం వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసు కొన్నారు. ఆసుపత్రి లోని ల్యాబ్, పార్మసీ లను పరిశీలించి పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసు కొన్నారు. బొప్పారం గ్రామం లో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఎలా అర్హ కుటుంబాన్ని సందర్శించి పేషెంట్ యొక్క రిపోర్ట్ వివరాలను స్వయంగా అడిగి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్. వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జి అధికారిని డాక్టర్.శ్రీదేవి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.ఉమాదేవి, కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈదులగూడ అంగన్వాడీల్లో పిల్లలకు అక్షరాభ్యాసం







**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 4:-** తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఈదులగూడలోని 1,2,3,4 అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగాసోమవారం తల్లిపాల ప్రాముఖ్యతను గురించి గర్భిణులకు బాలింతలకు అవగాహన కల్పించి, నూతనంగా చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. బిడ్డకు మొదటి గంటలో పసుపు పచ్చని రంగులో వచ్చే వ్యాధి నిరోధక శక్తి ఉన్న ముర్రుపాలను తప్పకుండా బిడ్డకు పట్టాలన్నారు. పాటించవలసిన పరిశుభ్రతను గురించి, బిడ్డకు తల్లి పాలు పడుతూనే తల్లి ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి, క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్ గురించి వివరించటం జరిగింది 8వ నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలని నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. అలాగే 6 నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి 2 సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిహెచ్ రామంజమ్మ లలితమ్మ రజిత హెల్పర్లు లక్ష్మి తల్లులు పావని కృష్ణవేణి మాధవి లావణ్య నీలిమ శ్రీలత రాధ పాల్గొన్నారు.

## సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వడ్ల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక



**చేవెళ్ల, ఆగస్టు 04, నవభూమి:** ఆగస్టు 2వ న మొయినాబాద్ మండల కేంద్రంలో (సిపిఐ )రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలో కందవాడ గ్రామానికి చెందిన వడ్ల సత్యనారాయణ ను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికోవటం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మూడవసారి పాలమాకుల జంగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 23 మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది. ఈ సందర్భంగా వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రజాసంఘాల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యవర్గానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌కు చిరు సత్కారం

### శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియ జేసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

**కాటారం, ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా నియమితులైన కాటారం మాజీ ఎంపీపీ పంతకాని తిరుమల-సమ్మయ్య లను సోమవారం రోజున ఉదయం ఆదర్శనగర్ లోని వారి స్వగృహంలో కాటారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్ మాట్లాడుతూ ముందుగా మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య లకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కాటారం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, కాటారం అవోపా అధ్యక్షుడు మద్ది లక్ష్మి నరసింహ మూర్తి, అయ్యప్ప ఆలయ చైర్మన్ బచ్చు ప్రకాష్, కముటాల రవీందర్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బీరెల్లి రమేష్, కోశాధికారి దారం నందకిశోర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అల్లాడి చంద్రమౌళి, ముక్క శ్రీనివాస్, దారం సంతోష్, బీరెల్లి తిరుమలేశ్, మద్ది శ్రీమన్ నారాయణ, మద్ది సంపత్, తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
సోమవారం
05, ఆగస్టు, 2025



## కస్తూరిబా పాఠశాలలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**కాటారం, ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం రోజున కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. హ్యాండ్ వాష్ చేసే విధానాన్ని పిల్లల చేత ప్రాక్టికల్ గా చేయించి,హ్యాండ్ వాష్ ఎలా చేసుకోవాలో ప్రత్యక్షంగా చూపించారు.బోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడగాలని విద్యార్థుల కు తెలియజేసారు.వంటశాలను,స్టోర్ రూం ను, శానిటేషన్ ను పరిశీలించి సిబ్బందికి తగు జాగ్రత్తలు తెలిపారు.విద్యార్థులకు ప్రతి రోజు వేడిగా వండిన ఆహార పదార్థాలను ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు మానసికంగా, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని,అలాగే క్రీడలు కూడా ఎంతో ఉపయోగ పడతాయని,విద్యార్థులు ఆటల పట్ల ఆసక్తి చూపాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఏం ఎల్ ఎచ్ పి డాక్టర్.గీత,ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ జె.శ్యామల,ప్రిన్సిపల్ చల్ల సునిత,ఉపాధ్యాయ సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

**బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 04:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మి నారాయణపురం గ్రామం బీఆర్ఎస్ పార్టీకి చెందిన, పలు బీఆర్ పార్టీ కుటుంబ సభ్యులు బండిపెల్లి నర్సమ్మ,గుండెవేణి రంజిత్ కుమార్, నూతనగంటి కొమురమ్మ, మరణించిగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధితుల స్వగృహాలకు వెళ్లి చిత్రపటాలకు , భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం అదే గ్రామంలో ఇటివలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మల్యాల ప్రవీణ్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్ బీఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షులు,నల్ల నాగిరెడ్డి పాలకుర్తి మాజీ ఎంపీపీ,మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,కారు పోతుల వేణు ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్,గుండెవేని శ్రీకాంత్ లక్ష్మి నారాయణపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,గూడ దామోదర్ పాలకుర్తి మాజీ వైస్ ఎంపీపీ,మల్యాల సరిత-పర్శరాములు గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్,బోడిగే ప్రదీప్ గ్రామ మాజీ ఉపసర్పంచ్,బోడిగే రామ్మూర్తి గ్రామ గౌడ సంగం అధ్యక్షులు,పోగు వాసుధేవు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు,లోడంగి గట్టయ్య ఉపాధ్యక్షులు,గుండె బిక్షపతి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు,ప్యారపు కుమార్ గ్రామ కోప్షన్ మెంబర్,మాధవ రెడ్డి,మసి రెడ్డి,చీటూరి చంద్రయ్య,లక్ష్మి నారాయణాపురం గ్రామ,మండల, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యూత్, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## నేడు రైతు వేదికలలో రైతు నేస్తం

**కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ**



**కాటారం, ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని రేగులగూడెం,కాటారం రైతు వేదికల వద్ద మంగళవారం రోజున ఉదయం 10 గంటల నుండి రైతు నేస్తం లో బాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయిల్ ఫామ్‌లో యాంత్రీకరణ గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ,పలు అంశాలపై సూచనలు ఇస్తారని,కాబట్టి రైతులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయిల్ ఫామ్ లో యాంత్రీకరణ విషయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుపే మెళకువలు తెలుసుకోగలరని సూచించారు.

## వాల్ ఆఫ్ కైండ్ నెస్ కార్యక్రమంలో పాలకుర్తి ప్రజానికం పాల్గొనాలి

**జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ మధార్**

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 04:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం పాత వస్తువులు,వస్త్రాలు ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న వాటిని సేకరించి వాటి అవసరం ఉన్న వారికి అందించే ఉద్దేశ్యంతో వాల్ ఆఫ్ కైండ్ నెస్ దయగల గోడ అనే కార్యక్రమం ద్వారా మహబూబాబాద్ జిల్లా,వావిలాల గ్రామ వాస్తవ్యులు,వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ పలు జిల్లాల్లో తన మిత్రుల ద్వారా నిర్వహిస్తున్న పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు మద్దెల రాజేష్ సహకారంతో పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఈ దయగల గోడ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మదార్,డాక్టర్ మేడారపు సుధాకర్ వస్త్రాలను అందించి,అనంతరం మాట్లాడుతూ..పాలకుర్తి మండల కేంద్రంలో వాల్ ఆఫ్ కైండ్ నెస్ దయగల గోడ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని,పాలకుర్తి పరిసర ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న తమ పాత వస్తువులు,వస్త్రాలను ప్రజలు ఈ ప్రాంతంలో ఇవ్వగలరని తద్వారా పేద ప్రజల అవసరాలు తీర్చిన వారిమి అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంపాల కృష్ణ,దామెర అశోక్, మహమ్మద్ హకీమ్, శోభన్, మధు తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రాష్ట్రంలో

# ఐఐఎం ఏర్పాటుకు కేంద్రం చేపట్టాలి

◆ **వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.కావ్య**



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(4)** తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)ఏర్పాటుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోని చేపట్టాలనికోరుతూవరంగల్ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో గళమెత్తారు.దేశంలో ఐఐఎం లేక పోయినఏకైకరాష్ట్రంతెలంగాణమే అని ఎంపీ గుర్తు చేశారు. లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో వరంగల్ ఎంపి ఈఅంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐఐఎంకు అవసరమైన భూమి,మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఐఎస్బి, ఐఐటి హైదారాబాద్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నాయని అన్నారు.రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకుఅనువైనవాతావరణం ఉందని ఎంపీ పేర్కొన్నారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ స్పందిస్తూ,ప్రస్తుతం హైదరాబాద్లో ఐ ఐ ఎం స్థాపనకు ఎటువంటి ప్రతిపాదన కేంద్రంవద్దపరిశీలనలో లేదని చెప్పారు. దేశంలో ఇప్పటికే 21ఐఐఎంలు ఉన్నాయని వివరించారు.కేంద్రం స్పందనపై వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య అసంతృప్తిని వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోనియువతకు మంచి మేనేజ్‌మెంట్ విద్య అవసరంఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈవిషయాన్ని గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం శక్తివంతమైన వృద్ధిని కొనసాగించడానికి, పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి నాణ్యమైన మానవ వనరుల అవసరం కీలకంగా మారిందన్నారు.ఇండస్ట్రియల్, ఇన్నోవేషన్ ,స్టార్ట్అప్ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వంటి డిమాండ్లను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి తెలంగాణ రాష్ట్రానికి తప్పనిసరి ఐఐఎం మంజూరు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీ కరణ చట్టం2014సెక్షన్93ప్రకారం అపాయింటెడ్ డే నుంచి 10 ఏళ్ల వ్యవధిలో వారసత్వ రాష్ట్రాల పురోగతి, స్థిరమైన అభివృద్ధి కోసం షెడ్యూల్ 13లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

పట్టణంలో వీధి ఆహార విక్రేతలు

# ప్రజారోగ్యాన్ని కాపాడాలి




**జనగామ, నవభూమి ప్రతినిధి ఆగస్టు (4):**వీధి ఆహార విక్రేతలు పరిశుభ్రతను కచ్చితంగా పాటించడంలో ప్రజారోగ్యాన్ని కాపాడాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి కోరారు.పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈశిక్షణా కార్యక్రమం నేషనల్అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ఇండియా (ఎన్ఎఎస్విఐ)మెప్మా, జనగామ మున్సిపాలిటీలు సంయుక్తంగా నిర్వహించాయి.వీధి విక్రేతలకు పరిశుభ్రత ప్రాముఖ్యత, భద్రతా ప్రమాణాలు, వ్యాధుల నివారణ మార్గాలు, ఆహార నిల్వ, వంట విధానం ప్లాస్టిక్ వినియోగ నివారణపై సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. పాస్ట్ ఏసి (ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్) ప్రామాణిక శిక్షణతో పాటు, ప్రతి విక్రేతకు ధృవీకరణ పత్రం, ఉచితంగా శుభ్రత గల అప్రాన్‌లు అందజేయడం జరిగిందన్నారు.ఈసందర్భంగా ఎన్ఎఎస్విఐ రాష్ట్రఅధ్యక్షులు రంగాశాలివాన్ మాట్లాడుతూ,నస్విగత26ఏళ్లుగా వీధి విక్రేతల హక్కుల కోసం పోరాడుతోందని, ఇప్పుడు సర్వ్ సేఫ్ ఫుడ్ ప్రాజెక్టు కింద తెలంగాణలో 1700 మందికి పైగా స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు శిక్షణ ఇచ్చామనితెలిపారు.జనగామలో ఇప్పుడు100 మందికి శిక్షణ ఇవ్వడం గర్వకారణమన్నారు.నెస్లే ఇండియా స్టేట్ కార్పొరేటీ మేనేజర్ వసీం అహ్మద్ మాట్లాడుతూ, శిక్షణలో చెప్పిన పరిశుభ్రత ప్రమాణాలను ప్రతి విక్రేత నిత్యజీవితంలో ఆచరణకు పెట్టాలని సూచించారు.ఎఫ్ఎస్ ఎస్ఎఐ మార్గదర్శకాల ప్రకారం పరిశుభ్రత పాటించడం వల్లనే వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందన్నారు.మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ, వీధుల పక్కన ఆహార విక్రయం చేసే ప్రతి విక్రేత ప్రభుత్వ నిబంధనల మేరకు చెత్తను పారవేయకుండా ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తమదేనని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వినీల్ కుమార్, మెప్మా జిల్లాకోఆర్డినేటర్ రమేష్ నాయక్, టౌన్ కోఆర్డినేటర్ వాణిశ్రీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు షాహిన్ సుల్తానా తిరుమల, ట్రైనర్ గురునాథ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వందలాది మంది వీధి ఆహార విక్రేతలు శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు.శిక్షణ ద్వారా వారికి పరిశుభ్రతపై అవగాహన పెరిగి, రాబోయే రోజుల్లో మరింత నాణ్యమైన భద్రతకలిగిన ఆహారం ప్రజలకు అందించగలుగుతారన్న నమ్మకం వ్యక్తమవుతోందన్నారు

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి

# అత్యధికప్రాముఖ్యత కల్పిస్తున్నది

◆ **మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి**



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(4)** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికిఅత్యధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నదని, ఇప్పుడు మొట్ట మొదటి ప్రాధాన్యత విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య అందించడం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జ్ డిఈవో పింకేష్ కుమార్లతో కలిసి స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ఘనపూర్ నియోజక వర్గంలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రగతిని ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు నిర్వహణ పాఠశాలలో నెలకొన్న సమస్యలు ఏర్పాటు చేయాల్సిన వసతులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అడిగి తెలుసు కున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలన్నారు.అన్నిరెసిడెన్షియల్ పాఠశాలలో తప్పనిసరిగా సిసి కెమెరాలాను వెంటనే ఏర్పాటు చేయాలన్నారుజఫర్గడ్ స్టేషన్ ఘనపూర్ కేజీబీవి మాడల్ స్కూల్స్ కు అప్రోచ్ రోడ్లను నిర్మాణం చేయాలన్నారు.హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సోషల్వెల్ఫేర్ పాఠశాలను వెంటనేవేరేభవనానికి మార్చాలన్నారు.అన్ని బాలికల రెసిడెన్షియల్పాఠశాలలో వాటర్ హిటర్స్ను‌ఏర్పాటుచేయాలన్నారుఅన్నిరెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో హైమాస్టైట్లుఏర్పాటు చేయాలన్నారు.విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలన్నారు.వంట గదులనుశుభ్రంగాఉంచుకోవాలని నాణ్యమైన కూరగాయలు, కోడి గుడ్లు, పప్పులుసరఫరాచేసుకోవా లన్నారు.విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎక్కడా రాజీపడవద్దని ఎలాంటి అవాంఛ నీయసంఘటనలు జరగకూడ దన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,ఏఒక్క విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని ప్రతీవిద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ ఉండాలని అన్నారు.విద్యార్థులకు మంచి ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలనిప్రిన్సిపాల్స్ అందరూ మంచి ఫలితాలు సాధించాలన్నారు.పాఠశాలలో సమస్యల పరిష్కారానికి ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించు కుందా మన్నారు.ఈసమావేశంలో డిఈవోలు వాసంతి,బోజన్న , ఎంఈవోలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలసి

# ఢిల్లీకి బయల్దేరిన కాంగ్రేస్ శ్రేణులు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 04:**ఓబీసీ రిజర్వేషన్ల కొరకు ప్రత్యేక రైల్లో ఎఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసి చలో ఢిల్లీ ప్రత్యేక కార్యక్రమానికి సోమవారం బయల్దేరిన,ఓబిసి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ, టిసి శ్రీనివాసన్ వైస్ చైర్మన్, మెరుగు శ్రీనివాస్ రాష్ట్ర కోఆర్డినేటర్,దేశగాని నాగరాజు ఏఎంసీ కొడకండ్ల డైరెక్టర్,గుగ్గిళ్ళ ఆదినారాయణ రాష్ట్ర సేవాదళ్, బొమ్మగాని విక్రమ్ గౌడ్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మసురం రవీందర్, పొడిసెట్టి వెంకన్న, జె వెంకటలక్ష్మి, ఐత రాజు, పులి అశోక్, ముస్కు సుధాకర్, తదితర రాష్ట్ర నాయకులున్నారు.




## మహిళా రైతులకు 50% రాయితీతో పనిముట్లు

**మండల వ్యవసాయ అధికారి గడ్డం అనూష**



**మహాముత్తారం ఆగస్టు 4 నవభూమి:** మహాముత్తారం మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్)లో భాగంగా మహిళా రైతులకు 2025-26 సం"నికి 50% రాయితీతో మొత్తం 130 పనిముట్లు కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గడ్డం అనూష తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్స్ - 90, పవర్ ఆపరేటర్స్ స్ప్రేయర్స్- 22, కల్టివేటర్/ కేజీ వీల్స్/డిస్క్ హార్రో -7, రోటవేటర్స్ -5, విత్తనం మరియు ఎరువులు వేసే మెషిన్ -1, బ్రష్ కట్టర్-1, పవర్ టిల్లర్ -1, పవర్ వీడర్-1, వరి గడ్డి కట్టే మెషిన్-2 భూమి కలిగిన మహిళా రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇందుకు కావలసిన పత్రాలు అప్లికేషన్ ఫామ్ మరియు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్,ట్రాక్టర్ కి సంబంధించిన వస్తువు కొనుగోలు ట్రాక్టర్ ఆర్సి, డీటెయిల్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, సంబంధిత పత్రాలు జత చేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

## లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి





**కల్వకుర్తి,ఆగస్టు 4, నవభూమి న్యూస్-**కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 22 వార్డులకు సంబంధించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి109 మంది లబ్దిదారులకు స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిమాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టించి పేదల సొంతింటి కలలు నెరవేరుస్తున్న గొప్ప ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొనియాడారు.గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని కాలం గడిపి నిరుపేదలను మోసం చేసిన టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలను అన్ని విధాల ఆదుకుంటున్నది అని శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిఅన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్, మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూమిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 04:** కప్రాయపల్లి గ్రామంలోని గ్రామ కంఠం భూమి విషయంలో స్థానిక సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు.మండలంలోని కాపురాపల్లి గ్రామానికి చెందిన సుంకర కృష్ణ స్వామి సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి లో గ్రామంలోని గ్రామ కంఠం భూమి కబ్జా విషయంలో ఫిర్యాదు ఇచ్చేశారు. ఇట్టి విషయంలోఇప్పటికే ఎన్నిసార్లు ప్రజావాణిలో ఇచ్చిన అధికారులు ఆదేశించిన స్థానిక యంత్రాంగం పట్టించకపోవడంతో విషయాన్ని ఆయన రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డికి వ దీనికి రెవెన్యూ కలెక్టర్ స్పందిస్తూ వెంటనే అక్రమంగా కబ్జా చేసిన చేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఆవు



**నేరేడుచర్ల ఆగస్టు 04 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందింది. సోమవారం రమావత్ నరేష్కు చెందిన పశువుల కొట్టంలో రాత్రి వచ్చిన గాలి, వానకు విద్యుత్ సర్వీస్ వైరు తెగి కొట్టం రేకుల మీద పడడంతో సోమవారం తెల్లవారుజామున కొట్టంలో ఉన్న ఆవుకు తగిలి అక్కడికక్కడే మృతి చెం దింది. ఆవు విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని యజమాని నరేష్ తెలిపారు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చానని, తనను అదుకోవాలని కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళన

**ఆసస్టు 04,నవభూమి:** ఎక్కడో.... పుట్టి ఎక్కడో... పెరిగి ఇక్కడే కలిశాం అంటూ నవాబుపేట్ మండల పరిధిలోని వట్టి మీనేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 2011-12 ఆర్థిక సంవత్సరానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులంతా 13 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. వారంతా ఆనాడు చదువుకున్నటువంటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు.పూర్వ విద్యార్థులందరూ కలిసి గురువులందరికి ఘనంగా సన్మానం చేశారు. ఫ్రెండ్షిప్ డే రోజునే వారంతా పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో ఒకరినొకరు కలుసుకోవడం వారంతా చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలు చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని పూర్వ విద్యార్థులకు గురువులందరు సూచనలు తెలియజేశారు. 13 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా శుభ పరిణామం అని గురువులందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, గోపికృష్ణ, జగదీశ్వర్, బుచ్చిరెడ్డి, వీరేశం, వెంకటయ్య, ఉషా, రవీందర్ నాయక్ పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.



## తల్లి పాల వారోత్సవం





**నేరేడుచర్ల ఆగస్టు 04 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం తల్లి పాల వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి నారు ఈ కార్యక్రమానికి తల్లులు పిల్లలు ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెప్పినారు ఇట్టి కార్యక్రమానికి ఆశ వర్కర్స్ అనూష, కళావతి, అంగన్వాడీ టీచర్స్ ఐశ్వర్య, కళావతి సంధ్య ఆయాలు సంతోషమ్మ రత్నమ్మ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలు





**నేరేడుచర్ల ఆగస్టు 04 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం రోజున జిల్లా నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి,ఆకుల జగతయ్య ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో పట్టణ మండల మరియు పాలకవీడు నాయకులు కేకు కట్ చేసి,బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణం లోని హాస్పిటల్లో పలువురి పేదలకు బ్రెడ్ పంపిణీ చేసి వారిని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పార్థనబోయిన విజయ్ కుమార్,సంకలమద్ది సత్యనారాయణరెడ్డి,పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి,పాలకవీడు మండల అధ్యక్షులు నరినాయక్,పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్,పట్టణ,మండల ప్రధాన కార్యదర్శులు పల్లెపంగ వీరబాబు,కాలం నాగయ్య,ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,మండల నాయకులు నందిపాటి హిందూజ,గొడ్డేటి పవన్,చెంచల కిరణ్,పాలకవీడు మండల పిఎసిఎస్ డైరెక్టర్లు రమావత్ శంకర్ నాయక్,కాటూరి శేషగిరిరావు,సీనియర్ నాయకులు మాలావత్ లక్ష్మణ్ నాయక్,మండల కార్యదర్శి బెజ్జం సైదులు,చింతమల సైదులు,ఆఫీస్ ఇన్చార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ గా సోమవారం ఏ రవి వర్మ బాధ్యతలు చేపట్టారు



**నేరేడుచర్ల ఆగస్టు 04 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల విద్యుత్ ఏఈ గా సోమవారం ఏ రవి వర్మ బాధ్యతలు చేపట్టారు ఆయన హైదరాబాదు నుంచి నేరేడుచర్లకు వచ్చినారు తెలిపారు పాలకీడు ఏఈ నేరేడుచర్ల ఇన్చార్జిగా ఉన్న శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండలో మహిళ ఆత్మహత్యాయత్నం

**హనుమకొండ, నవభూమి:-** జిల్లాలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. తీసుకున్న అప్పు తీర్చకుండా కేసులు పెట్టి వేధిస్తున్నారని డబ్బులు ఇచ్చిన మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పన్నెండు సంవత్సరాల క్రితం దేవన్నపేటకు చెందిన చంద్రశేఖర్ నుంచి ముల్కనూరుకు చెందిన గుడికందుల రమేష్ అప్పు తీసుకున్నాడు. కొంతకాలం తరువాత అప్పు తీర్చమని అడిగితే తీర్చకుండా రమేష్ ఇబ్బందులకు గురిచేశాడు. అప్పు తీర్చేందుకు రేపు, మాపు అంటూ వాయిదాలు వేస్తూ వచ్చాడు గుడికందుల రమేష్ . దీనిపై చంద్రశేఖర్ పలుమార్లు పంచాయితీలు పెట్టినప్పటికీ రమేష్ పట్టించుకోలేదు. అంతేకాకుండా ముల్కనూరు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు కూడా పట్టించుకోలేదు.న్యాయం కోసం దాదాపు నాలుగు నెలల నుంచి స్టేషన్ చుట్టూ బాధిత కుటుంబ సభ్యులు తిరుగుతున్న పరిస్థితి. ఈనెల 5న డబ్బులు చెల్లించేందుకు రమేష్ అగ్రిమెంట్ రాసిచ్చాడు. అయితే ఇచ్చిన గడువు వరకు డబ్బులు ఇవ్వకపోగా బాధితులపైనే ముల్కనూరు పోలీస్ స్టేషన్లో రమేష్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను పోలీస్స్టేషన్కు రప్పించి విచారణ చేపట్టారు.

### మీ గ్రామాలలో

# మా సుంకిరెడ్డి- మొబైల్ హెల్త్ క్యాంప్

- మీ ఆరోగ్యం - మా బాధ్యత
- ఆరోగ్యవంతమైన కల్వకుర్తి లక్ష్యంగా సుంకిరెడ్డి కార్యాచరణ
- ప్రతి గ్రామంలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్
- ప్రతి ఇంటికి మెరుగైన ఆరోగ్యం





**కల్వకుర్తి,ఆగస్టు 4,నవభూమిన్యూస్:**-కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతోగ్రామ,గ్రామాన ఏర్పాటు చేయనున్న.."సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్"లనుఉద్దేశించి వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ -సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ..ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యంఆరోగ్యవంతమైన కల్వకుర్తికై ప్రతి గ్రామానికి సుంకిరెడ్డిమొబైల్ హెల్త్ క్యాంప్ సేవలుమా ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు.కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగావిద్య-వైద్యం - ఉపాధిరంగాలలో ప్రతి కుటుంబానికిఅండగా ఉండాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని,మా సంకల్పం ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ప్రాథమిక వైద్యసేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి, ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగాచూడాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలియజేస్తూ,మేము ఏర్పాటు చేస్తున్న సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లనుప్రముఖ వన్ మెడి హబ్ అనే సంస్థతో కలిసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని అని పేర్కొన్నారు.ఈ సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలుప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం,పెద్ద పెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి,వాటిని అడ్డుకోకునే,సూచనలు సలహాలు,ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి,వారిని చైతన్య పరచడం మా లక్ష్యం అని తెలిపారు.సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ముఖ్యంగా...ఆధునాతన టెక్నాలజీ తో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని,ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని,ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని,ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిల్రుబిన్,కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్,గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్ మరియు కాల్షియం, యూరియా,షుగర్ మొదలగు టెస్ట్ లను ఉచితంగా మారుమూల గ్రామాల ప్రజలకు అందించి,వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు.క్యాంపులో భాగంగా మొదటి క్యాంప్ ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 6వ తారీఖు బుధవారం రోజుప్రారంభించబోతున్నామనితెలియజేశారు.ఈకార్యక్రమంలోవన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్,వెల్దండ సీనియర్ నాయకులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ చొరవతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

# చౌక ధరకు సిమెంట్,చౌకగా ఇసుక

- సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 4:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై భారం పడకుండా చౌక ధరపై సిమెంట్ లభించే విధంగా సిమెంట్ పరిశ్రమల యాజామాన్యాలను కోరినట్టు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు.సోమవారం సాయంత్రం సబ్ కలెక్టరేట్ సబ్ కలెక్టర్ ఛాంబర్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బై పాస్ రోడ్డు సమీపంలో ఈనెల 7న సాండ్ బజార్ ను తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవిష్ మిశ్రా ప్రారంభించనున్నారని తెలిపారు. ఒక టన్ను ఇసుక రూ.1,250 రూపాయలకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులు సాండ్(డంపింగ్) బజార్ నుంచి ఇసుకను తీసుకొని వెళ్లాలన్నారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని అదాని సిమెంట్, ఆల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో 3,500 మంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, దాంతోపాటు నియోజకవర్గ పరిధిలో వికలాంగులకు ఒంటరి మహిళలకు మరో 1,500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం సాధ్యమైన తక్కువ ధరకు సిమెంట్ అందించేందుకు గాను ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిశ్రమ ప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. ఒక్కొక్క ఇందిరమ్మ ఇంటికి సుమారు 225 సిమెంట్ బస్తాలు కావాల్సి ఉంటుందని, 5 వేల ఇందిరమ్మ ఇండ్లకు సుమారు 13 లక్షల సిమెంట్ బస్తాలు సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ఒక సిమెంట్ బస్తా ఉత్పత్తి ధరకే, రవాణా చార్జీలు చెల్లించే విధంగా ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈనెల ఏడులోగా సాండ్ డంపింగ్ ప్రారంభించి సమయంలోనే తక్కువ ధరకు సిమెంట్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశించారు. అందుకు గాను సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ యాజమాన్యం పేర్లతో పత్రాలను అందజేశారు. నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని కోరినట్టు తెలిపారు. అదాని సిమెంట్స్, ఆల్ట్రాటెక్ సిమెంట్ స్థానిక పరిశ్రమ ప్రతినిధులు తమ యాజమాన్యానికి ఈ విషయాన్ని తెలియజేసి అతి త్వరగా సిమెంట్ అందించే విధంగా తమ వంతు కృషి చేస్తామని ప్రతినిధులు తెలిపారు. అదాని సిమెంట్స్ హెడ్ సుబ్బులక్ష్మణ్, ఆల్ట్రా టెక్ సిమెంట్ ప్రతినిధులు వి. శ్రీను, మహేష్ కుమార్, ఆర్డబ్లుఎస్ డిఇఇ వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

### ధర్మస్థలి ఘటనపై సెట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపి

# దోషులను కఠినంగా శిక్షించాలి

**నేరేడుచర్ల ఆగస్టు 04 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కర్ణాటక రాష్ట్రంలో ధర్మస్థలి ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని నేరేడుచర్ల ఉత్తం పద్మావతి నగర్లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం(%ూాఔ% )సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి ధర్మస్థలి లో అమ్మాయిలను మహిళలను సుమారు 300 పైన అత్యాచారం చేసి ఈరోజు వరకు ఎవరికీ తెలియకుండా తమ తప్పులను ప్రభుత్వ పెద్దల అండతోటి బయటికి రాకుండా కప్పిపుచ్చారు చివరికి ఒక పారిశుద్ధ్య కార్మికుడు ధైర్యం చేసి కంప్లైంట్ చేశాక ఈరోజు దాని గురించి సభ్య సమాజానికి తెలిసింది ఏ ప్రభుత్వం ఉన్నా ధర్మస్థలివారు ఇచ్చేటి కాసులకు కక్కుర్తి పడి వాళ్ళ చేస్తున్న ఘోరాలను అఘాయిత్యాలను దాచిపెడుతూ వాళ్ళని కాపాడుకుంటూ వచ్చారు ఈ సంఘటన యావత్ భారతదేశాన్ని కలవరపరిచింది మహిళలు ధర్మస్థలానికి వెళ్లాలంటేనే భయభ్రాంతులకు లోనవుతున్నారు పవిత్ర స్థలమని చెప్పుకొని ధర్మస్థలిలో ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటు సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ కమిటీ వేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ డిమాండ్ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు హుజూర్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి పావని డివిజన్ నాయకులు రేష్మ శ్యామల మరియమ్మ సత్యమ్మ నాగేంద్ర మల్లేశ్వరి మాలాంబి తదితరులు పాల్గొన్నారు




# విద్యతోపాటు క్రీడలలో విద్యార్థులు అసక్తి చూపాలి

**మిర్యాలగూడ ఆగస్టు 4 :**మిర్యాలగూడ పట్టణం శాస్త్ర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కి సోమవారం ప్రముఖ ఇండియన్ క్రికెట్ మాజీ చీఫ్ సెలెక్టర్ ఎం.ఎస్.కె. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాతో పాటు క్రీడలలో దృష్టి సారించాలని అన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా కింద విద్యా ఉద్యోగాలలో అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ తమకు నచ్చిన క్రీడల్లో ప్రతిభను చూపాలన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎం ఎస్కె ప్రసాద్ మంచి జవాబులిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ శిక్షణ గురువు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత సురేష్, ప్రముఖ ఆర్కిటెక్ట్ రమేష్, శస్త్ర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ పాశం సింధు పాల్గొన్నారు.



## రైతులకు ఎరువుల కొరత సృష్టించొద్దు

### ఎరువుల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారిణి అనురాధ



**చేవెళ్ల, ఆగస్టు 04 (నవభూమి):**రైతులకు ఎరువుల పూల షాపుల యజమానులు కొరత సృష్టించకూడదని మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిణి అనురాధ అన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని మండల కేంద్రంలోని వివిధ ఎరువుల షాపును ఆమె తనిఖీ చేశారు. రైతులకు ఎరువుల షాపుల యజమానులు ఏదైనా ఇబ్బంది కలిగించినట్లు తన దృష్టికి వస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. యూరియా 71.865 మెట్రిక్ టన్నులు, డి.ఏ.పీ 15 టన్నులు, ఎస్.ఎస్.పీ 18.1 టన్నులు, ఎం.ఓ.పి 5.8 టన్నులు, కాంప్లెక్స్ 65.6 టన్నులు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. రైతులకు కావాల్సిన ఎరువులు నాలుగు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. యూరియా అందుబాటులో లేకపోయిన కొద్ది సమయములో అందిస్తామన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఆమె సూచించారు. ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని ఎరువుల షాపుల యజమానులను ఆమె ఆదేశించారు మోయినాబాద్ మండలంలో ఎరువుల షాపులు కలుపుకొని రైతులకు ఎరువులు అందుబాటులో ఉండగలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా సుధాకర్ గౌడ్




**చేవెళ్ల,ఆగస్టు 04, నవభూమి:** ఆగస్టు 2వ తేదీన మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలో జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎం. సుధాకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు గారు హాజరైనారు. 23 మందితో కూడిన జిల్లా నూతన కార్యవర్గంలో తనకు చోటు కల్పించడం పట్ల ఆయన రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రజాసంఘాల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.

## జిల్లాలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పర్యటన



**భూపాలపల్లి/మహాముత్తారం ఆగస్టు4 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలంలో తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జ్ రవి పటేల్ గడపగడపకు బీసీ బహుజన నినాదంతో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ హరి శంకర్ గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యుల ఆదేశాలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. భూపాలపల్లి, గోరు కొత్తపల్లి మండలలలోని పలు గ్రామాలలో బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులతో కలిసి పలు అంశాల గురించి చర్చించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు మరియు తీన్మార్ మల్లన్న పెట్టబోయే రాజకీయ పార్టీ గురించి చర్చించి భవిష్యత్తు పరిణామాలు రాజకీయంగా సామాజికంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ముందు ఉండడం కోసం ఇప్పటి నుండి ప్రతిరోజు ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యల మీద పోరాడడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. తప్పకుండా యువతకు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంటుందని దానికి గ్రామస్థాయి నుండి గడపగడపకు వెళ్లి తీన్మార్ మల్లన్న ఆశయాలు విద్య, వైద్యం, సత్వర న్యాయం అనే అంశాలు కీలకంగా ప్రస్తావిస్తూ ముందుకు పోవాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్, సలీం పాషా, వనం నరేష్ ముదిరాజ్ పీర్ల రాంబాబు, పల్లెబోయిన తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌ను మర్యాద పూర్వకంగా కలసిన శివరాజ్

### జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,బసుక.శివరాజ్ యాదవ్

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(4)**ఛలోఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ట్రైన్ లో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ను జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బసుక.శివరాజ్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్ నాయకులకు పలు సూచనలు చేస్తూ పార్టీ భవిష్యత్ గురించి మాట్లాడారు,బీసీ రిజర్వేషన్ కోసం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పోరాడుతుందని బీసీ రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందని అన్నారు.





## వర్షాభావ పరిస్థితుల్లో దేవదుల నీటితో పొలాలు కాపాడుకోవచ్చు

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(4)** జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీకూడా దేవాదుల నీటితో పంటపొలాలను కాపాడుకునే అవకాశం ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్తో కలిసి స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ రైతులు, నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశంనిర్వహించారు.రైతుల పొలాలు ఎండిపోకుండా నీటిని సర్దుబాటు చేయాలని,నీటి నిర్వహణపట్ల అధికారులుప్రత్యేక దృష్టిపెట్టివంతులవారీగాఅందిస్తూ రైతులందరికీ సహకరించాలన్నారు. వర్షపాతం తక్కువగా నమోదై నందున నీటిని వృధా కాకుండా పంటలకు నీరు అందించే బాధ్యత అధికారులదేనన్నారు.వర్షపాతం తక్కువగా నమోదవడంతో రైతుల ఆందోళన పడకుండా నీటి నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని కొంతమంది రైతులు భూముల విషయంలో న్యాయం చేయాలని సమావేశం దృష్టికి తీసుకురాగా శాసన సభ్యులుగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.నీళ్లు రాని బొమ్మకూరు పరిసర ప్రాంతాలోని మేకలు గట్టు, మండల గూడెం, ఖిలాషాపూర్, కేశవ తండా, చర్ల తండా తదితర తండాలు, గ్రామాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆయా గ్రామాలలోని చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎక్కడ రైతులకు సాగునీటి కొరతరానీయ కూడదని, రైతులకు కూడా ధైర్యం చెప్పాలని అధికారులకు తెలియ చెప్పారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ, హనుమకొండ జిల్లాల నీటిపారుదల శాఖ ఎస్సీలు సుధీర్, వెంకటేశ్వర్లు డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు,రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర నేడు మిర్యాలగూడకు

### ఎస్ఎఫ్ఐ నేత జగన్ నాయక్




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 4:-** నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 6 నియోజకవర్గాలు 26 మండలాలను తాకుతూ మిర్యాల్గుడకు ఈ నెల 5న మిర్యాలగూడ రానున్నడని ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షులు ఎం. జగన్ నాయక్ తెలిపారు. సంక్షేమ హాస్టల్లో, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి ఎండకు ఎన్నుకుంటూ వానకు తడుచుకుంటూ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలని ఒక దృఢ సంకల్పంతో సాగుతున్న సంఘర్షణ సైకిల్ యాత్ర 5న మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో వస్తున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సంఘర్షణ సైకిల్ యాత్రకు మద్దతుగా నిలవాలని సైకిల్ యాత్రలో వచ్చిన సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలకు మద్దతుగా నిలిచి విద్యార్థి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ప్రేమించిన యువతికి మరొకరితో నిశ్చితార్థం: మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

### బెదిరింపు వల్లే చనిపోయాడంటూ తల్లి ఫిర్యాదు



**మిర్యాలగూడ,ఆగస్టు 4:-** మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన ఆదివారం రాత్రి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇందిరమ్మ కాలనీకి చెందిన కారు డ్రైవర్గా పనిచేస్తున్న కేశ బోయిన కార్తీక్ (26) ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆలస్యంగా గమనించిన కుటుంబ సభ్యులు కిందికి దించేటప్పటికి మృతి చెందాడు. మృతుడు కార్తీక్ దామరచర్ల మండలం బొత్తల పాలెం గ్రామానికి చెంది, ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీలో ఉంటున్న ఓ బాలికను ప్రేమించాడని, అది ఇష్టంలేని బాలిక తల్లి ఇటీవల మృతుడు కార్తీక్పై ఫోక్సో కేసు కూడా పెట్టిందని సమాచారం. ఈ కేసులో బెయిల్పై బయటకు వచ్చిన కార్తీక్ ప్రేమించిన అమ్మాయి దూరం అవుతుందన్న మనస్తాపంతో కొద్దిరోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా, సకాలంలో కుటుంబ సభ్యులు కాపాడారు. ఆదివారం ఫ్రెండ్ బర్త్ డే పార్టీకి వెళ్లిన సందర్భంగా సదరు బాలికకు ఇష్టం లేని పెళ్లి చేసేందుకు ఆమె కుటుంబం ప్రయత్నిస్తుందని తెలియడంతో మనస్థాపానికి గురైనాడని, ఇదే విషయంలో వేణుగోపాల స్వామి, చింటూ అనే వ్యక్తులు బెదిరించడంతో తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి తల్లి సుజాత ఒన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం మోటార్ సైకిలిస్టు నర్సింహా మృతి



**మిర్యాలగూడ ఆగస్టు 4:-** మిర్యాలగూడ పట్టణం రాజీవ్ చౌక్ వద్ద ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటకు గుర్తు తెలియని వాహనం మోటార్ పై వెళ్తున్న యువకుడు నర్సింహా మీదుగా పోవడంతో తల అంతా నుజ్జు అయి మరణించాడు. పెయింటర్ పని చేస్తున్నాడని పోలీసు టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమనర్సయ్య తెలిపారు. వాహనాన్ని త్వరలో చేదిస్తాన్నారు.

## హైదరాబాద్లో కుండపోత వర్షం.. జలదిగ్బంధంలో కీలక ప్రాంతాలు

**హైదరాబాద్ నవభూమి:-** హైదరాబాద్ నగరంలో కుండ పోత వర్షం కురుస్తోంది. సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. భాగ్యనగరంలోని అనేక ప్రాంతాలు భారీ ఎత్తున వర్షపు నీరు నిలిచిపోయింది. సెక్రటేరియట్ బస్టాప్స సిటీ సెంట్రల్ జోన్ నీట మునిగాయి. ట్యాంక్ బండ్-సెక్రటేరియట్ మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఖైరతాబాద్, లక్డీకాపూల్, హిమాయత్ నగర్, నారాయణగూడ పరిసర ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ కింద నిలిచిపోయిన వర్షపు నీరు నిలిచిపోవడంతో.. ఖైరతాబాద్- పంజాగుట్ట మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఖైరతాబాద్ వాటర్ బోర్డు కార్యాలయం వెనుక ఓ ప్రైవేట్ స్కూల్ నీట మునిగింది. వందలాది మంది విద్యార్థులు స్కూల్లోనే చిక్కుకుపోయారు.కుండపోత వర్షం కారణంగా నగరాల్లోని పలురోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. తెలుగు తల్లి ఫ్లైఓవర్, నారాయణగూడ ఫ్లైఓవర్ పై కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు నిలిచిపోయాయి. మ్యాన్ హోల్స్ ప్రమాదకర రీతిలో పొంగిపొర్లుతున్నాయి. హిమాయత్ నగర్-నారాయణగూడ మార్గంలోనూ వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.కాగా, నారాయణగూడ, హిమాయత్ నగర్, సోమాజిగూడ, పంజాగుట్ట, ఖైరతాబాద్ సహా అనేక లోతట్టు ప్రాంతాలకు సహాయక చర్యల కోసం హైడ్రా ప్రత్యేక బృందాలను పంపింది. అలాగే హైడ్రా టీమ్స్ బోట్లనూ సిద్ధం చేస్తున్నాయి. జీహెచ్ఎంసీ 350 మాన్సూన్ టీమ్స్ రంగంలోకి దించింది. లోతట్టు ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది.

### మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి అదనపు

## నూతన భవన నిర్మాణాన్ని 2నెలల్లో పూర్తి చేయాలి

◆ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ త్రిపాఠీ





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 4:-** మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి అదనపు నూతన భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి వినియోగంలో తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆసుపత్రి అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మిర్యాలగూడ ఆస్పత్రికి 160 కేవి జనరేటర్ మంజూరైనందున రెండు నెలల్లో జనరేటర్ ను ఆసుపత్రిలో నెలలోపు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్ ను ఆదేశించారు .అలాగే ఆసుపత్రి స్థాయి వంద పడకల నుండి 200కు పెరిగినందున ఏడుగురు అదనపు సానిటేషన్ సిబ్బంది ఆసుపత్రికి మంజూరు కాగా, వారిని నియమించుకోవాలని సూచించారు.సోమవారం సాయంత్రం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది, ఓపి రిజిస్టర్ లను పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు. ఆస్పత్రికి వస్తున్న డయాలసిస్ పేషెంట్లు, నిర్వహిస్తున్న సర్జరీలు, ఆసుపత్రిలో ఇబ్బందులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. నూతన భవన నిర్మాణంలో భాగంగా పెండింగ్ లో ఉన్న 4 కోట్ల 50 లక్షల రూపాయల బిల్లులను త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆమె తెలిపారు. రోగులు వచ్చినప్పుడు కాజువాలిటీ లో డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రి ద్వారా ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లతోపాటు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కాగా జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో గత నెల 250 సర్జరీలు నిర్వహించడం జరిగిందని, దీంతోపాటు, 20 మేజర్ సర్జరీలు చేశామని, మోకాలు చిప్పల మార్పిడి, హిప్ మార్పిడి చికిత్సలు 20 వరకు నిర్వహించడం జరిగిందని, వివిధ అంశాలలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని, అంతేకాక లక్ష్య పథకానికి కూడా ఈ ఆసుపత్రి ఎంపికైనట్లు తెలిపారు. ఆస్పత్రి వైద్యులతో జిల్లా కలెక్టర్ సమావేశమై ఆసుపత్రి ద్వారా అందించాల్సిన మెరుగైన వైద్య సేవలపై చర్చించారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ , ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ సమరద్ శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్, ఆసుపత్రి డాక్టర్లు మాధవ్ కుమార్, జగేందర్ ఉన్నారు.

### ఎరుకల హక్కుల పోరాట సమితి

## రాష్ట్ర అధ్యక్షునిగా దేవరాయ సాయిలు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 04:**జాతీయ ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షునిగా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన,దేవరాయ సాయిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ నాయకత్వం అధికారికంగా సోమవారం ప్రకటించింది.హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వై హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం లో ఆ సంఘం జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల సారథ్యంలోని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రకటించారు.అనంతరం జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎరుకల హక్కుల కోసం నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ఉద్యమకారుడు దేవరాయ సాయిలు అని, మహనీయుల ఆలోచన స్ఫూర్తితో అనేక ఉద్యమాలు నడిపించి తన జీవితాన్ని జాతి కోసం అంకితం చేసిన వ్యక్తికి రాష్ట్ర అధ్యక్షుడు చేయడం మనందరికీ గర్వకారణం అని, అలాంటి నిజాయితీపరుడు, నిస్వార్థుడు భవిష్యత్తులో మరింత సేవ చేస్తాడని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిన నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, వారి నమ్మకాన్ని వమ్ము చేయనని, అట్టడుగు వర్గాల ప్రజల కోసం, బహుజన రాజ్యాధికారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, అన్ని జిల్లాలలో ఉన్న ఎరుకల ను ఏకం చేసి హక్కుల కోసం పోరాటం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఎరుకల హక్కుల పోరాట సమితి ప్రధాన డిమాండ్ అయినటువంటి ఏకలవ్య కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాలకమండలి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా వివిధ సంఘాలకు ఇచ్చినటువంటి మాదిరిగానే ఎరుకల కు ఏకలవ్య భవన్ నిర్మించి ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన తీరు అతని,నిబద్ధతకు నిదర్శనం.గ్రామీణ ప్రాంతంలో జన్మించి, కడు పేదరికం అనుభవించిన ఏనాడు వెనకడు వేయకుండా తన జాతి కోసం అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి దేవరాయ సాయిలు.జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన దేవరాయ సాయిలు, అతి సామాన్య కుటుంబంలో జన్మించి, చిన్ననాటి నుంచే అభ్యుదయ భావాలు, పోరాట పటిమను వంట పట్టించుకోని, ఎన్నో ఆటుపోట్లు , ఎదుర్కొని, ఒక దశలో కుటుంబాన్ని పోషించలేని పరిస్థితుల్లో కూడా, వెనకడుగు వేయకుండా, ఎరుకలక్కుల పోరాట సమితిని బలోపేతం చేయడం కోసం, జాతి హక్కుల కోసం వెనకడుగు వేయకుండా తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి.తాను ఉద్యమంలోకి రాకముందు, గ్రామస్థాయిలో ఒక జాతీయ పార్టీని బలోపేతం చేసిన, ఆ తర్వాత అది వదిలి ఉద్యమం కోసం పార్టీని వదిలి అంచలంచలుగా ఎదిగి ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడుగా ఎదగడం అ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషంలో ఉన్నారు.

### సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్ను

## పర్యవేక్షించిన ప్రధాన కార్యదర్శి

◆ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,అరవింద్ కుమార్







**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(4)** తెలంగాణ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అరవింద్ కుమార్ పర్యవేక్షించారు.సోమవారం,రెసిడెన్షియల్ స్కూల్లోస్టాక్ రూమును సందర్శించి విద్యార్థుల భోజనం కొరకు వినియోగిస్తున్న సామాగ్రిని పరిశీలించినారు.విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్తో కలిసి స్వయంగా ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ పరిశీలించారు పట్టణంలోని హన్మకొండ రోడ్డులో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సోషల్వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అరవింద్ కుమార్ పర్యవేక్షించారు.తొలుత రెసిడెన్షియల్ స్కూల్ వద్దకు చేరుకున్న ప్రభుత్వ ప్రధానకార్యదర్శి అరవింద్ కుమార్కు జిల్లాకలెక్టర్ మొక్కనుఅందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.ఈసందర్భంగావనమహోత్సవాన్ని పురస్కరించుకొనిప్రధానకార్యదర్శిఅరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్లు కలిసి మొక్కలు నాటారు.సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్లకు విద్యార్థులు పుష్ప గుచ్చాలు అందించి గార్డ్ ఆఫ్ ఆనర్ పలికి ఘనంగా పాఠశాలలోకి స్వాగతం పలికారు.పాఠశాలలో భోజనశాలను సందర్శించి పరిశుభ్రతను, వంటగదిని వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల కొరకు తెప్పించిన వంట సామాగ్రి స్టాక్ రూమును సందర్శించి వస్తువుల నాణ్యతను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు భోజనం చేస్తూ విద్యార్థులతో మాట్లాడారు భోజనం బాగుంటుందా? మెను ప్రకారంగాఆహారంపెడుతున్నారా? అని పలు ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ విద్యార్థులతో శ్రద్ధగా చదువు కోవాలని క్రమశిక్షణతో మెలగా లన్నారు ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నందునఈఅవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత చదువు లు అభ్యసించి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని చెప్పారు.ఈ కార్య క్రమంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్,శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, జిల్లాబాలికల పర్యవేక్షణ అధికారి గౌసియా బేగం,సివిల్ సప్లై డిటి లు శ్రీనివాస్,లచ్చు నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఇదే..



**నిజామాబాద్-నవభూమి:-** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. రేపు(ఆదివారం) నిజామాబాద్లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. అమిత్ షా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.రేపు(ఆదివారం) ఉదయం 11:25లకు గుజరాత్లోని అహ్మదాబాద్ ఎయిర్పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట ఎయిర్పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్నగర్లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంటేశ్వర్ క్రాస్ రోడ్లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2: 45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు.

## కేటీఆర్కు జైలు జీవితం తప్పదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల స్ట్రాంగ్ వార్నింగ్



**హనుమకొండ:నవభూమి:-** మాజీమంత్రి కేటీఆర్కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని ఎద్దేవా చేశారు నాయిని రాజేందర్ రెడ్డి.ఇవాళ(శనివారం) హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని ఆరోపించారు నాయిని రాజేందర్ రెడ్డి.తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్: ఎమ్మెల్యే నాగరాజు మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. ఇవాళ(శనివారం) హన్మకొండలో మీడియాతో నాగరాజు మాట్లాడారు. సీఎం రేవంత్రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహౌస్లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు.

## 20 ఏళ్లకు సరిపడా విద్యుత్ ఉతత్తికి ప్రణాళికలు

**కొల్లాపూర్, నవభూమి:-** హైడల్ పవర్తో పాటు పంప్డ్ స్టోరేజ్తో విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల లలితాంబిక సోమే శ్వర ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెన్కో, ట్రాన్స్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జూరాల నుంచి పులిచింతల వరకు కృష్ణానది మీద ఉన్న హైడల్ పవర్ ప్రాజెక్టులను సమీక్ష చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అవసరమైతే ప్రపంచ పేరుగాంచిన కన్సల్టెంట్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. సోలార్ ద్వారా పగలు జరిగే ఉత్పత్తిని స్టోరేజ్ చేసి రాత్రివేళ ఉపయోగానికి అవసరమైన సాంకేతికతను దానికి అవసరమైన స్టోరేజ్ వ్యవస్థను రూపొందించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1978లోనే ముందు చూపుతో అత్యాధునికమైన సాంకేతికతను పరిచయం చేసిందని తెలిపారు. రాబోయే తరాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ హితమైన పవర్ను ఉత్పత్తి చేసి అందించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది నిరంతరాయంగా డిమాండ్కు అనుగుణంగా విద్యుత్ను అందించిన సిబ్బంది ని అభినందించారు. సీఎండీ నుంచి కింది స్థాయి సిబ్బంది దాకా వారికి అవసరమైన సాంకేతికతను పెంపొందించుకోవడానికి అవసరమైన సిలబస్ రూపకల్పనతో పాటు అవసరమైన నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. గ్రీన్ హైడ్రోజన్, ఫ్లోటింగ్ సోలార్, రూఫ్ సోలార్, థర్మల్ పవర్, పవన విద్యుత్, అణు విద్యుత్ బ్యాటరీ స్టోరేజ్ లాంటి ప్రత్యామ్నాయ విద్యుత్ కోసం వినియోగాన్ని ఎక్కువ మొత్తంలో అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

